# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...




News Portal Designing
Epaper Designing &
Web Hosting
Vn Media
+91 8099779988
vnteluguday@gmail.com



సంపుటి : 3 | సంచిక : 267 | సోమవారం 2 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri

"పవిత్ర మాఘపౌర్ణమి రోజు బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం. ప్రపంచ మార్కెట్లతో భారత్‌ను అనుసంధానిస్తున్నాం. భారత దేశ ఆర్థిక ప్రయాణం స్థిరంగా సాగుతోంది. యువశక్తి కేంద్రంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం. ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నాం. రైతులు, దళిత, గిరిజన సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలి. కర్తవ్యభవన్‌లో రూపొందించిన మూడో బడ్జెట్ ఇది. నైపుణ్యం, పోటీతత్వం, ఉత్పాదకతతో భారత్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్తాం. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ ఆధారిత బడ్జెట్ ఇది. అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ఉండేలా చూస్తాం. 2025 ఆగస్టు తర్వాత 350 సంస్కరణలు తీసుకువచ్చాం. ఆర్థిక ప్రణాళికలపై అంతర్జాతీయ పరిణామాల ప్రభావం ఉంది. ఉద్యోగ కల్పన, ఆర్థిక సుస్థిరత సాధనకు సంస్కరణలే మార్గం."

# యువశక్తి బడ్జెట్

## రూ.53.47లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

- పద్దులో 43శాతం పథకాలకే కేటాయింపు
- రెవెన్యూ రాబడులను రూ.35,33,150 కోట్లుగా అంచనా
- మూలధన రాబడులను రూ.18,14,165 కోట్లు
- మూలధన రాబడుల్లో రూ.16,95,768 కోట్లు అప్పులు
- కేటాయింపుల్లో రక్షణ, రవాణా రంగాలకు అగ్ర తాంబూలం
- గ్రామీణ భారతానికి నిధులు విడిల్చారు
- వ్యవహాయానికి టెక్నాలజీ సొబగులు అద్దేలా కేటాయింపులు

2

## దేశ ఆర్థికానికి 3 కర్తవ్యాలు

- రైతులు, దళిత, గిరిజన సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలి
- కర్తవ్యభవన్‌లో రూపొందించిన మూడో బడ్జెట్ ఇది
- నైపుణ్యం, పోటీతత్వం, ఉత్పాదకతతో భారత్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్తాం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

2

## క్యాన్సర్ బాధితులకు భరోసా

- 'బయో ఫార్మా శక్తి' పథకాన్ని ప్రకటించిన నిర్మలమ్మ
- రూ.10వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయో ఫార్మా శక్తి పథకం
- బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన నిర్మలమ్మ



## వికసిత్ భారత్‌కు రోడ్‌మ్యాప్‌గా కేంద్ర బడ్జెట్

- బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు
- త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది
- 2047 మిషన్ లక్ష్యాల మేరకు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టాం
- వికసిత్ భారత్ ప్రయాణం వేగవంతానికి బడ్జెట్ తోడ్పాటును అందిస్తుంది.

2

## సాగుకు 'ఏఐ' సాయం




- రైతుల కోసం 'భారత్ విస్తార్'
- వ్యవసాయ సూచనలిచ్చే బహుభాషా టూల్
- అన్నదాతల అరచేతికి 'భారత్ విస్తార్'
- ప్రాంతీయ భాషల్లో వ్యవసాయ సూచనలిచ్చే ఏఐ టూల్
- వ్యవసాయ రంగానికి రూ.1,27,290 కోట్ల బడ్జెట్
- పశుపోషణ, డైరీ, పౌల్ట్రీ పరిశ్రమలకు 'క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకం'

3




## దేశవ్యాప్తంగా జిల్లాకొక బాలికల హాస్టల్

- ఐదు యూనివర్సిటీ టౌన్‌షిప్‌లు ఏర్పాటు: బడ్జెట్‌లో నిర్మల
- దేశవ్యాప్తంగా 15,000 కంటే ఎక్కువ పాఠశాలల్లో కంటెంట్ ల్యాబ్‌లు ఏర్పాటుకు మద్దతు
- భారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్ ఏర్పాటు

2

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం



- ఎంపీలంతా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి: భట్టి
- ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క
- ఈసారి బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయని భావించినా.. ఈ ఏడాది కూడా అదే జరిగింది
- సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదు

హైదరాబాద్

కేంద్ర బడ్జెట్ తెలంగాణను నిరాశకు గురి చేసిందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయని భావించినా.. ఈ ఏడాది కూడా అదే జరిగిందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదని విమర్శించారు. మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించామన్నారు. బయోఫార్మాపై ఫోకస్ - మిగతా3లో



## దేశ సంక్షోభంపై మోదీ సర్కార్ గుడ్డిగా వ్యవహరిస్తోంది

- కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర బడ్జెట్-2026పై కాంగ్రెస్ అగ్రనేతల విమర్శలు
- వాస్తవ సంక్షోభాలను విస్మరించారని రాహుల్ మండిపాటు
- యువతకు ఉద్యోగాలు లేవు, పొదుపు ఆవిరైపోతోంది
- అసమానతలు బ్రిటిష్ కాలం నాటికంటే దారుణం

## నిందితుల వాంగ్మూలాల ఆధారంగా

# సాగిన దర్యాప్తు

- ఫోన్ ట్యాపింగ్ కేసు - ముగిసిన మాజీ సీఎం కేసీఆర్ విచారణ
- నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలో ముగిసిన సిట్ విచారణ
- కేసీఆర్ కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసిన సిట్
- కేసీఆర్‌ను 4 గంటల 50 నిమిషాల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- కేసీఆర్ వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు



హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) అధికారులు సుమారు 5 గంటలుగా విచారణ చేశారు. విచారణ ప్రక్రియను ఆడియో, వీడియో రూపంలో ఐదుగురు ఉన్నతాధికారుల సిట్ బృందం రికార్డింగ్ చేసింది. విచారణ అనంతరం ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితులు ఇచ్చిన సమాచారం, వాంగ్మూలాల ఆధారంగా సిట్ అధికారులు కేసీఆర్‌పై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మొత్తం విచారణ ప్రక్రియను సిట్ - మిగతా3లో



## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర ప్రమాణం

- ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె ఖ్యాతి గడించారు.
- సునేత్రకు ఎక్సైజ్ శాఖ కేటాయింపు
- సునేత్ర ప్రమాణంతో ఎన్సీపీ చీలిక వర్గాల విలీనానికి విఘాతం కలిగినట్టు కనిపిస్తోంది.

# అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఏఐ విజన్

హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నిర్వహించనున్న తొలి ఏఐ పాలసీ సింపోజియానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం



- విదేశీ పర్యటన ముగించుకున్న రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌కు ముఖ్యమంత్రి
- తెలంగాణ రైజింగ్- 2047 విజన్ లక్ష్యాలను ప్రపంచానికి వివరించడానికి రేవంత్‌రెడ్డి బృందం పర్యటన
- హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి సర్టిఫికెట్ కోర్సు చేసిన మొదటి సీఎంగా ఘనత
- అమరవీరుల స్మారక ట్రస్టు కార్యక్రమానికి సీఎం
- రాత్రి హైదరాబాద్ రానున్న సీఎం రేవంత్‌రెడ్డి రేపు మంత్రులు, పీసీసీ ముఖ్యనేతలతో సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై చర్చ
- మున్సిపల్ ఎన్నికలు, ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, ముఖ్య నేతల విచారణ, బొగ్గు గనుల వివాదం తదితర అంశాలపై సమాలోచనలు జరిపే అవకాశం

హైదరాబాద్

విదేశీ పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నేడు హైదరాబాద్‌కు రానున్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొని అమెరికాలో లీడర్‌షిప్ కోర్సు పూర్తి చేసిన సీఎం, ఈ రాత్రికి నగరానికి చేరుకోనున్నారు. రేపు మంత్రులు, పీసీసీ ముఖ్యనేతలతో సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై చర్చించనున్నారు. ఈ నెల 4 నుంచి సీఎం మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం జిల్లాల్లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగిసింది. - మిగతా3లో



## ఇది దిశానిర్దేశం లేని అబద్ధాల బడ్జెట్

- పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ
- ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థికవ్యవస్థను సర్వనాశనం చేస్తోంది
- ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదు
- ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది

# యువశక్తి బడ్జెట్

స్వాతంత్ర భారత చరిత్రలో తొలిసారి ఆదివారం కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా సంస్కరణల పథాన్ని కొనసాగింపునకే మొగ్గుచూపారు. ఈ మేరకు 2026–27 వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభకు సమర్పించిన ఆమె మొత్తం రూ.53,47,315 కోట్లతో ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ రాబడులను రూ.35,33,150 కోట్లుగా అంచనా వేసిన ఆర్థిక మంత్రి అందులో పన్నుల ద్వారా రూ.28,66,922 కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా రూ.6,66,228 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. మూలధన రాబడులను రూ.18,14,165 కోట్లుగా ప్రతిపాదించారు. మూలధన రాబడుల్లో రూ.16,95,768 కోట్లు అప్పులు ద్వారా సమీకరించనున్నట్లు వివరించారు. కేటాయింపుల్లో రక్షణ, రవాణా రంగాలకు అగ్ర తాంబూలం ఇచ్చిన నిర్మలమ్మ, గ్రామీణ భారతానికి నిధులు విదిల్చారు. అలాగే, వ్యవహాయానికి టెక్నాలజీ సొబగులు అద్దేలా కేటాయింపులు చేశారు. వ్యయానికి సంబంధించి, రెవెన్యూ వ్యయం రూ.41,25,494 కోట్లుగా పేర్కొన్నారు. ఇందులో వడ్డీ చెల్లింపులకే రూ.14,03,972 కోట్లు వెళ్లనున్నట్లు వివరించారు. మూల ధన వ్యయం రూ.12,21,821 కోట్లుగా ప్రతిపాదించారు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.4 శాతంగా అంచనా వేసిన ఆర్థికమంత్రి వచ్చే ఏడాది 0.1 శాతం తగ్గించాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఇక రాబడులకు సంబంధించి ప్రతి రూపాయిలో రుణాలు ద్వారానే అత్యధికంగా 24 పైసలు సేకరించనున్నట్లు తెలిపారు. ఆదాయ పన్ను ద్వారా 21 పైసలు, కార్పొరేట్ పన్నుల ద్వారా 18 పైసలు, జీఎస్టీ, ఇతర పన్నుల ద్వారా 15 పైసలు, పన్నేతర ఆదాయం 10 పైసలు, కేంద్ర ఎక్సైజ్ సుంకాల ద్వారా 6 పైసలు, కస్టమ్స్ సుంకాల ద్వారా 4 పైసలు, రుణేతర మూల ధన రాబడుల ద్వారా 2 పైసలు వస్తాయని అంచనా వేశారు.

### రంగాలవారీగా కేటాయింపులు

రవాణా రంగం – రూ.5,98,520 కోట్లు
రక్షణ రంగం – రూ.5,94,585 కోట్లు
గ్రామీణాభివృద్ధి రంగం – రూ.2,73,108 కోట్లు
హోంశాఖ కార్యకలాపాలు రూ.2,55,234 కోట్లు
వ్యవసాయ అనుబంధ రంగాలు – రూ.1,62,671 కోట్లు
విద్యారంగం – రూ.1,39,289 కోట్లు
ఇంధన రంగం – రూ.1,09,029 కోట్లు
వైద్య, ఆరోగ్యం – రూ.1,04,599 కోట్లు
పట్టణాభివృద్ధి – రూ.85,522 కోట్లు
ఐటీ, టెలికాం – రూ.74,560 కోట్లు
వాణిజ్యం, పరిశ్రమలు – రూ.70,296 కోట్లు
సాంఘిక సంక్షేమం – రూ.62,362 కోట్లు
శాస్త్ర సాంకేతిక రంగాలకు – రూ.55,756 కోట్లు
పన్ను నిర్వహణ – రూ.45,500 కోట్లు
ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ – రూ.22,119
ఆర్థిక నిర్వహణ – రూ.20,649 కోట్లు
ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి – రూ.6,812 కోట్లు

### బడ్జెట్లో రూపాయి రాక

అప్పులు – 24 శాతం
ఆదాయ పన్ను – 21 శాతం
కార్పొరేషన్ పన్ను – 18 శాతం
జీఎస్టీ, ఇతర పన్నులు – 15 శాతం
పన్నేతర ఆదాయం – 10 శాతం
ఎక్సైజ్ డ్యూటీ – 6 శాతం
కస్టమ్స్ ఆదాయం – 4 శాతం
రుణం లేని మూలధనం – 2 శాతం

### రూపాయి పోక

రాష్ట్రాలకు పన్ను చెల్లింపులు – 22 శాతం
రుణాలకు వడ్డీ చెల్లింపులు – 20 శాతం
కేంద్ర ప్రభుత్వ పథకాలు – 17 శాతం
రక్షణ రంగం – 11 శాతం
కేంద్ర ప్రాయోజిత పథకాలు – 8 శాతం
ఆర్థిక సంఘం, ఇతర బదిలీలు – 7 శాతం
ఇతర ఖర్చులు – 7 శాతం
ప్రధాన సబ్సిడీలు – 6 శాతం
పౌర పింఛన్లు – 2 శాతం

### బడ్జెట్‌లో 43శాతం పథకాలకే

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన జంబో బడ్జెట్‌ను రూ.53.47కోట్లతో పద్దు ప్రతిపాదించారు. అయితే ఈసారి బడ్జెట్‌లో పథకాలకు అగ్రతాంబూలం ఇచ్చారు. మొత్తం బడ్జెట్‌లో 43శాతం నిధులను కేవలం స్కీమ్స్ కోసమే కేటాయించడం గమార్హం. కేంద్రం 2026–27 ఆర్థిక సంతవ్సరంలో రూ.23.21లక్షల



కేట్లను వివిధ రకాల పథకాల కోసం కేటాయింపులు చేసింది. ఇది మొత్తం బడ్జెట్‌లో 43శాతం. స్కీమ్స్‌కు మోదీ సర్కారు ఎంత ప్రధాన్యం ఇస్తుందో ఈ కేటాయింపులే స్పష్టం చేస్తున్నాయి. అయితే ఈ పథకాలను రెండు వర్గాలుగా కేంద్రం విభజించింది. అందులో ఒకటి సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్, రెండోది కేంద్ర ప్రాయోజిత పథకాలు ( సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్). ఈ రెండింటిలో కూడా సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్‌కు ఏకంగా 17.22 లక్షల కోట్లు కేటాయించింది.
సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్‌ను సైతం కేంద్రం ఐదు రకాలుగా విభజించింది. 1. జనరల్ సర్వీస్, 2. ఎకానమిక్ సర్వీస్, 3. సోషల్ సర్వీస్, 4. సబ్సిడీ, 5. ఇతర స్కీమ్స్ ఉన్నాయి. వీటిలో సబ్సీడీల కోసం ఏకంగా రూ.4.55లక్షల కోట్లను కేంద్రం ప్రతిపాదించింది. ఇందులో ఫుడ్ సబ్సిడీ కోసం రూ.2.28 లక్షల కోట్లు కాగా, ఫెర్టిలైజర్ సబ్సిడీ కోసం రూ. 1.71లక్షల కోట్లను కేటాయించింది. అలాగే, పెట్రోలియం సబ్సిడీ కోసం రూ. 0.12లక్షల కోట్లను ప్రతిపాదించింది.

### రాష్ట్రాలకు రూ.4.41లక్షల కోట్లు

ఈ బడ్జెట్‌లో కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే నిధుల విషయాన్ని కూడా ప్రస్తావించింది. రూ.4.41లక్షల కోట్లను 2026–27 ఆర్థిక సంవత్సరంలో పన్నులు, ఇతర రూపాల్లో ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇందులో 16వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.29 లక్షల కోట్లు ఉంటాయని ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

### వడ్డీలకు రూ.14.04లక్షల కోట్లు

2026–2027 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం వడ్డీ చెల్లింపులకు భారీగా కేటాయింపులు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.14.04లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకే కేటాయించినట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే, జీతాల కోసం రూ.1.66లక్షల కోట్లు, పెన్షన్స్ కోసం రూ.2.96లక్షల కోట్లను కేంద్రం ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

## దేశ ఆర్థికానికి 3 కర్తవ్యాలు

యువశక్తి కేంద్రంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నామని, రైతులు, దళిత, గిరిజన సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలని ఆకాంక్షించారు. దేశ ఆర్థికానికి మూడు కర్తవ్యాలను నిర్దేశించుకున్నట్లు చెప్పారు. నైపుణ్యం, పోటీతత్వం, ఉత్పాదకతతో భారత్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్తామని చెప్పారు. లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతున్న క్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు సమ్మిళిత వృద్ధి అవస్యమన్న ఆమె, అభివృద్ధి ఫలాలు ప్రతీ రైతు, రాజ, రాలు, యువతకు చేరాలని పేర్కొన్నారు. ఇందు కోసం మూడు కర్తవ్యాలను నిర్దేశించుకున్నారు. "పేదలు, సమాజంలో బాగా వెనుకబడినవారు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న వారిపై దృష్టిపెట్టాలని మా ప్రభుత్వం సంకల్పించింది. ఈ సంకల్పానికి కార్యరూపం ఇచ్చేందుకు తొలిసారి ఈ బడ్జెట్ కర్తవ్య భవన్‌లో రూపొందించాం. దీనిద్వారా మూడు కర్తవ్యాలతో స్ఫూర్తి పొందాం. మొదటి కర్తవ్యం ఉత్పాదకను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, స్థిరీకరించడం. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్థిరత్వాన్ని సాధించడం. రెండో కర్తవ్యం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం, వారి సామర్థ్యాల్ని పెంచడం, ప్రగతి ప్రస్థానంలో వారిని భాగస్వాములుగా తీర్చిదిద్దడం. మూడో కర్తవ్యం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్గానికి అనుగుణంగా ప్రతి కుటుంబం, ప్రతి కమ్యూనిటీ, ప్రాంతం, రంగానికి అన్ని వనరులను అందుబాటులో ఉంచడం, సౌకర్యాలు కల్పించడం, అవకాశాలు పెంపొందించడం."
ఆర్థిక సుస్థిరత కోసం ఆరు కీలక రంగాల్లో సంస్కరణలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఫార్మా విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో కొత్త విద్యాసంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశ సెమీ కండక్టర్ రంగం వృద్ధి కోసం రూ.40 వేల కోట్లతో ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఏపీ సహా 5 రాష్ట్రాలో ప్రత్యేక కార్యక్రమం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఒడిశా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ కోసం ప్రత్యేక మైనింగ్ మిషన్ చేపట్టనున్నట్లు చెప్పారు. ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
"ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. హైటెక్ టూల్ రూమ్స్ ఏర్పాటు, జౌళిరంగం ఆధునీకరణ. పరిశ్రమలకు విద్యా సంస్థలు అనుసంధానిస్తాం. మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేసి జౌళి ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడతాం. బయో ఫార్మా, సెమీకండక్టర్, ఎంఎస్‌ఎంఈలకు చేయూతతో పాటు పారిశ్రామికవాడల ఆధునీకరిస్తాం. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం. దీర్ఘకాలిక భద్రత, నగరాల అభివృద్ధికి ఆర్థిక జోన్లు ఏర్పాటు చేస్తాం. క్రీడా ఉత్పత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడతాం." అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

## దేశవ్యాప్తంగా జిల్లాకొక బాలికల హాస్టల్

దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలికల వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్స్ కేంద్రాలకు సమీపంలో 5 విశ్వవిద్యాలయ టౌన్‌షిప్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. టౌన్‌షిప్‌లలో నివాస సౌకర్యాలు, పరిశోధన మౌలిక సదుపాయాలతో పాటు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఉంటాయి. దేశవ్యాప్తంగా 15,000 కంటే ఎక్కువ పాఠశాలల్లో కంటెంట్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌కు మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. "జిల్లాకో హాస్టల్ ఉన్నత విద్యను అభ్యసించే అమ్మాయిలకు, యువతులకు సురక్షితమైన, అందుబాటులో ఉండే వసతిని నిర్ధరించడంలో సహాయపడతాయి. తద్వారా అధునాతన శాస్త్రీయ విభాగాలలో విద్యార్థుల నమోదు మెరుగుపడుతుంది"

### భారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్ ఏర్పాటు

పశువైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు రుణ– సంబంధిత మూలధన సబ్సిడీ మద్దతు పథకాన్ని ఆమె ప్రకటించారు. గుజరాత్ జామ్‌నగర్‌లోని ఆయుష్ ఫార్మసీలు, ఔషధ పరీక్ష ప్రయోగశాలలు, ఔను సంప్రదాయ వైద్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. వెయ్యి కంటే ఎక్కువ గుర్తింపు పొందిన భారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం సహాయక పరికరాల ఉత్పత్తిని పెంచడానికి ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నిధులు కేటాయించనున్నట్లు ప్రతిపాదించారు. "ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్ కారిడార్ల సమీపంలోని 5 విశ్వవిద్యాలయాల టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడంలో మా ప్రభుత్వం రాష్ట్రాలకు మద్దతు ఇస్తుంది. అనేక విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధన సంస్థల, నైపుణ్య కేంద్రాలు, రెసిడెన్షియల్ సముదాయాలను ఈ ప్రణాళికాబద్ధమైన టౌన్‌షిప్‌లు నిర్వహిస్తాయి. ఉన్నత విద్యకు సంబంధించి స్టెమ్ సంస్థలలో ఎక్కువ గంటలు అధ్యయనం చేయడం, ప్రయోగశాలల్లో పని చేయడం వల్ల విద్యార్థినులకు సవాళ్లు ఎదురవుతాయి. అందుకే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్, క్యాపిటల్ సపోర్ట్ ద్వారా ప్రతి జిల్లాలో ఒక బాలికల హాస్టల్ ఏర్పాటు చేయబడుతుంది"

### వికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించి చర్యలు

విద్య నుంచి ఉపాధి, వ్యవస్థాపకత వరకు అనే స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయనున్నామని, వికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేయనుందని ఆర్థికమంత్రి తెలిపారు. కృత్రిమమేధతో పాటు ఆవిర్భవిస్తున్న కొత్త సాంకేతికతలకు మద్దతిచ్చేందుకు నిధులు కేటాయించనున్నట్లు నిర్మల తెలిపారు. ప్రతిపాదిత కమిటీ ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదక శక్తిగా సేవల రంగంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేస్తుందని నిర్మల అన్నారు. యువ భారత్ ఆకాంక్షలను నెరవేర్చడానికి స్పష్టమైన మార్గాన్ని అందించడం ఆ చొరవ లక్ష్యం అని తెలిపారు. "యువ భారతదేశం ఆకాంక్షలను నెరవేర్చేందుకు చర్యలను అందించడానికి, ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదకంగా సేవల రంగంపై దృష్టి సారించే చర్యలను సిఫార్సు చేయడానికి హై పవర్‌తో కూడిన సంస్థల స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను" అని ఆమె చెప్పారు.

### కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు

"కృత్రిమ మేధస్సుతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు. రైతులు, మహిళలు, యువత, దివ్యాంగులతో సహా ప్రజలందరికీ కొత్త అవకాశాలను పొందేందుకు వీలుగా సాంకేతికతను స్వీకరించడం కోసం ఏఐ మిషన్, నేషనల్ క్వాంటం మిషన్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫండ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ ఇనోవేషన్ ఫండ్‌ల ద్వారా కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది" అని నిర్మల తెలిపారు.

# క్యాన్సర్ బాధితులకు భరోసా

దేశ ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా మధుమేహం, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో బయో ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు భారీ ప్రణాళికను ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో బయో ఫార్మాస్యూటికల్ రంగానికి రూ.10,000 కోట్ల పెట్టుబడితో బయో ఫార్మా శక్తి కార్యక్రమాన్ని ప్రకటించారు.
ప్రపంచ స్థాయి బయోఫార్మా తయారీ కేంద్రంగా భారత్
పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రసంగంలో సీతారామన్ మాట్లాడుతూ, దేశంలో మధుమేహం, క్యాన్సర్ సహా పలు అసంక్రమిత వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని గమనించామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు దీర్ఘాయువు, నాణ్యమైన జీవితం అందించడంలో జీవసంబంధిత ఔషధాలు (బయోలాజికల్ మెడిసిన్స్) కీలకమని పేర్కొన్నారు. అందుకే భారతదేశాన్ని ప్రపంచ స్థాయి బయోఫార్మా తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

### భారత్ స్థానం మరింత పటిష్టం

బయో ఫార్మా శక్తి కింద వచ్చే ఐదేళ్లలో రూ.10,000 కోట్ల వ్యయంతో సమగ్ర బయోఫార్మా ఎకోసిస్టమ్‌ను నిర్మించనున్నారు. బయోఫార్మా, బయోసిమిలర్ ఔషధాల తయారీ సామర్థ్యాలను పెంచడం, దేశీయ పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం, అధునాతన సాంకేతికతలను అందుబాటులోకి తేవడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. విదేశాలపై ఆధారపడకుండా స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచ సరఫరా చైన్‌లో భారత్ స్థానం మరింత పటిష్టం చేయాలని కేంద్రం భావిస్తోంది.
ఇందులో భాగంగా బయో ఫార్మా ఫోకస్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు మూడు ప్రత్యేక సంస్థలను స్థాపించనున్నారు. ఇవి కొత్త ఔషధాల అభివృద్ధి, శిక్షణ, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌లో కీలక పాత్ర పోషిస్తాయని ప్రభుత్వం తెలిపింది. క్యాన్సర్ రోగులకు ఊరట కలిగించే కీలక నిర్ణయాలను కూడా బడ్జెట్‌లో ప్రకటించారు. మొత్తం 17 క్యాన్సర్ సంబంధిత మందులు, ఔషధాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయిస్తున్నట్లు నిర్మస తెలిపారు.

### డ్రగ్ కంట్రోల్ వ్యవస్థను మరింత బలోపేతం

దీని వల్ల చికిత్స ఖర్చు తగ్గి రోగులకు తక్కువ ధరకే మందులు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. అదనంగా ప్రత్యేక వైద్య ప్రయోజనాల కోసం ఉపయోగించే మందులపై దిగుమతి సుంకాన్ని కూడా తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇది అరుదైన, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలిగించే చర్యగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఔషధాల నాణ్యత, భద్రత విషయంలో రాజీ లేకుండా డ్రగ్ కంట్రోల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. నిపుణులను నియమించి పర్యవేక్షణను కఠినతరం చేయడం ద్వారా నకిలీ, నాసిరకం మందుల తయారీకి అడ్డుకట్ట వేయాలని యోచిస్తోంది. బయో ఫార్మా రంగంతో పాటు వ్యూహాత్మక, భవిష్యత్ పరిశ్రమల తయారీ విస్తరణకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. నగరాల చుట్టూ ఆర్థిక మండలాలను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. దీని ద్వారా పరిశ్రమల పెరుగుదలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని కేంద్రం భావిస్తోంది. బడ్జెట్ ప్రారంభంలో సీతారామన్ మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర వృద్ధితో ముందుకు సాగిందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో సంస్కరణలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. మొత్తానికి బయోఫార్మా రంగానికి ప్రకటించిన భారీ ప్రోత్సాహం దేశ ఆరోగ్య రంగానికి కొత్త దిశానిర్దేశం చేయనుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్స ఖర్చు తగ్గడం, స్వదేశీ ఔషధ తయారీ పెరగడం వల్ల ప్రజలకు ప్రత్యక్ష లాభాలు చేకూరనున్నాయి. భారత్‌ను ప్రపంచ బయో ఫార్మా కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# వికసిత్ భారత్‌కు రోడ్‌మ్యాప్‌గా కేంద్ర బడ్జెట్

"చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టాం. బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశాం. కేంద్ర బడ్జెట్ ద్రవ్యలోటును నియంత్రిస్తుంది. మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో మరింత ఊతమిచ్చాం. లోకల్ నుంచి గ్లోబల్ స్థాయికి భారత్ ఎదిగింది. యువశక్తిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉంది. యువతకు గేమింగ్, టూరిజం, క్రీడా సౌకర్యాలు కల్పించాం. వికసిత్ భారత్ ప్రయాణం వేగవంతానికి బడ్జెట్ తోడ్పాటును అందిస్తుంది. సంస్కరణలకు బడ్జెట్ నూతన ఉత్తేజాన్ని ఇస్తుంది. భారత్‌ను డేటా సెంటర్‌గా మార్చేందుకు ట్యాక్స్ హాలిడే ఉపయోగపడుతుంది. ఇది భారత్‌ను డేటా సెంటర్ హబ్‌గా మారుస్తుంది. ఉద్యోగాల కల్పనకు కేంద్ర బడ్జెట్ మరింత దోహదం చేస్తుంది." కేంద్ర బడ్జెట్ భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్‌గా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. 2047 మిషన్ లక్ష్యాల మేరకు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ 140 కోట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిందని అన్నారు. సంస్కరణలను బలోపేతం చేయటంతోపాటు వికసిత్ భారత్ నిర్మాణానికి రోడ్‌మ్యాప్‌గా పనిచేస్తుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేసినట్లు తెలిపారు. త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనుందని, చరిత్రాత్మక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య సమతూకం పాటించారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కొనియాడారు. ప్రభుత్వ సంస్కరణల అజెండాను రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌గా అభివర్ణించిన ప్రధాని మోదీ, ఆ ఎక్స్‌ప్రెస్‌కు బడ్జెట్ కొత్త శక్తిని అందించిందని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు యువతకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తాయని చెప్పారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే ఉండిపోవాలని భారతీయులు అనుకోవడం లేదని, సాధ్యమైనంత వేగంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పద్దు మహిళా సాధికారతకు నిదర్శనంగా ఉందని, వరుసగా తొమ్మిదిసార్లు దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్ రికార్డు సృష్టించారని ప్రధాని మోదీ ప్రశంసించారు. "మౌలిక సదుపాయలను బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్‌లో అనేక చర్యలు తీసుకున్నాం. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, దేశవ్యాప్తంగా జలమార్గాల విస్తరణ, హై–స్పీడ్ రైలు కారిడార్, టైర్–2, టైర్–3 నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, నగరాలకు బలమైన ఆర్థిక పునాదిని అందించేందుకు మున్సిపల్ బాండ్లకు ప్రోత్సాహం. ఈ చర్యలన్నీ వికసిత భారత్ వేగాన్ని మరింత పెంచుతాయి. ఈ బడ్జెట్ 2047 వికసిత్ భారత్‌కు బలమైన ఆధారం. భారత్ ఏ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై సవారీ చేస్తుందో దానికి ఈ బడ్జెట్‌తో కొత్త శక్తి, వేగం లభించనున్నాయి. చారిత్రక సంస్కరణలు ఆంక్షాలతో నిండిన దేశీయ సాహసిక్, నైపుణ్యం కలిగిన యువతకు ఆకాశమే హద్దుగా అవకాశాలు కల్పిస్తాయి. ఏ దేశానికైనా గొప్ప బలం వారి పౌరులే. ఈ మధ్య కాలంలో మా పౌరుల సామర్థ్యాలను పెంచేందుకు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నాం.



# సాగుకు 'ఏఐ' సాయం

దేశ రైతులకు గుడ్ న్యూస్. 'భారత్ విస్తార్' పేరుతో ఏఐ బహుభాషా టూల్‌ను తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 'భారత్ విస్తార్' టూల్‌తో కేంద్ర ప్రభుత్వ అగ్రి స్టాక్ వెబ్‌సైట్లను, భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) వ్యవసాయ మార్గదర్శకాలను, అధునాతన ఏఐ సిస్టమ్‌లను అనుసంధానిస్తారు. దేశ రైతుల వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి 'భారత్ విస్తార్'లోని ఏఐ సమాచారం దోహదపడుతుందని నిర్మల తెలిపారు. పంటసాగు చేపట్టే క్రమంలో ముప్పును తగ్గించే విలువైన సలహాలను ఇది అందిస్తుందన్నారు.

తద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులను ఏఐతో ఏకీకృతం చేయాలనే భారత సర్కారు విజన్ కూడా సాకారం అవుతుందన్నారు. రైతులు తమతమ ప్రాంతీయ భాషల్లోనే ఈ టూల్ ద్వారా వ్యవసాయ సూచనలను పొందొచ్చని ఆర్థిక మంత్రి చెప్పారు. పంటసాగు మెళకువలు, పంట ఉత్పాదకతను పెంచే సిఫారసులు, వాతావరణ సూచనలు, పంటల తాజా మార్కెట్ ధరలు వంటి సమాచారం మొత్తం 'భారత్ విస్తార్' టూల్‌లో ఉంటుందన్నారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం ప్రస్తుతం దేశంలో ఉన్న 46.1 శాతం మంది రైతులకు ఈ ఏఐ టూల్ ఉపయోగపడుతుందన్నారు.

**పశుపోషణ, ఫిషరీస్, డైరీ, పౌల్ట్రీ రంగాలకు వరాలు**

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ. 1,27,290 కోట్లు కేటాయించారు.

రూ. 10,466.39 కోట్లను వ్యవసాయ పరిశోధన, విద్యకు కేటాయించారు.

ఫిషరీస్ (మత్స్యకార) రంగం కోసం 500 రిజర్వాయర్లు, అమృత్ సరోవర్‌ల సమీకృత అభివృద్ధి. దేశంలోని సముద్ర తీర ప్రాంతాల మత్స్యకారులకు చేయూత. స్టార్టప్‌లు, మహిళా సంఘాలు, రైతుల ద్వారా మత్స్యకారులకు మార్కెట్ లింకేజీ ఏర్పాట్లు.

పశుపోషణ, డైరీ, పౌల్ట్రీ రంగాల్లోని పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆధునికీకరణ కోసం 'క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకం' అమలు. సప్లై చైన్ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు డైరీ, పౌల్ట్రీ పరిశ్రమలకు చేయూత. తద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ఏర్పాట్లు.




పలు రాష్ట్రాల్లో కొబ్బరి, చందనం (శాండల్ వుడ్), జీడిపప్పు, కొకోవా, అగార్ చెట్లు, బాదం, వాల్ నట్స్, పైన్ నట్స్ లాంటి పంటలను సాగు చేసే దిశగా రైతులకు ప్రోత్సాహం.

జీడిపప్పు, కొకోవా ప్రాసెసింగ్‌లో భారత పరిశ్రమలు స్వయం సమృద్ధిని సాధించేలా ప్రోత్సాహం. ఈ విభాగంలో 2030 నాటికి భారతీయ బ్రాండ్ల ఆవిర్భావానికి చేయూత.

**వ్యవసాయ రంగం వల్లే 7 శాతం ఆర్థిక వృద్ధి రేటు**

"భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు 7 శాతానికి పెరిగిందంటే అందుకు ప్రధాన కారణం వ్యవసాయ రంగమే. మేం వ్యవసాయ రంగ వికాసానికి గతంలోనూ చాలా చర్యలను చేపట్టాం. అవి మంచి ఫలితాలను ఇచ్చాయి. లక్షలాది మంది చిన్న, సన్నకారులు జీవితాల్లో ఎదిగారు. విత్తనాలు, ఎరువులతో ముడిపడిన సప్లైలో రైతులు కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ సాగునీరు, విద్యుత్, ఎరువులను సమర్థంగా వినియోగించుకొని భారత రైతులు పంటల ఉత్పాదకతను పెంచుతున్నారు. దేశంలో దాదాపు కోటి మంది రైతులు, 3 కోట్ల మంది చిరువ్యాపారుల జీవితాలు కొబ్బరిసాగుపై ఆధారపడి ఉన్నాయి. కొబ్బరి ఉత్పత్తిలో ప్రపంచ నంబర్ 1 స్థానంలో భారత్ ఉంది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడంతో పాటు చిన్న,సన్నకారు రైతులను పైకి తీసుకురావడమే వికసిత భారత్ మిషన్ లక్ష్యం" అని ఆర్థిక మంత్రి నిర్మల చెప్పారు.

**ఆ ప్రజలను, ఆ రాష్ట్రాలను మేం విస్మరించలేదు!**

"మేం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని చెబుతుంటాం. దాన్ని చేతల్లో అమలు చేసి కూడా చూపిస్తాం. దేశ వ్యవసాయ రంగంలో ఈ దిశగా చాలా పనులు చేశాం. పంటసాగు ఉత్పాదకతను రైతులు పెంచుకోవడంలో దోహదపడ్డాం. చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయమూ లాభదాయకంగా మారేలా చేయగలిగాం. రైతులకు ముమ్మర శిక్షణా కార్యక్రమాలను నిర్వహించగలిగాం. దేశ వ్యవసాయ రంగ ఆదాయంలో దాదాపు 16 శాతం వాటా పశుపోషణ విభాగానిదే. అందుకే పాడిరైతులను, పాల డైరీల నిర్వాహకులను ప్రోత్సహించాలని మేం నిర్ణయించాం. ప్రత్యేకించి దేశంలోని పేద వర్గాల ప్రజలను మేం ఎన్నడూ మర్చిపోలేదు. అంతగా ఆర్థిక వనరులు లేని రాష్ట్రాలను కూడా విస్మరించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉపాధి కల్పనకు, పారిశ్రామిక వికాసానికి పెద్దపీట వేశాం. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది" అని ఆర్థిక మంత్రి నిర్మల పేర్కొన్నారు.

# నిందితుల వాంగ్మూలాల ఆధారంగా సాగిన దర్యాప్తు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు ఆడియో, వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ పూర్తయిన తర్వాత సిట్ బృందం కేసీఆర్ నివాసం నుంచి వెనుదిరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై ఈ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురిని సిట్ విచారించింది. నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారించినట్టు తెలుస్తోంది.

కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ అంశంలో సిట్ అధికారులు పలు కీలక ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ఈ విచారణ నందినగర్‌లోని నివాసం రెండో అంతస్థు గదిలో జరుగింది. ఈరోజు మధ్యాహ్నం పలు డాక్యుమెంట్లు, పరికరాలతో సిట్ అధికారులు కేసీఆర్ నివాసంలోకి వెళ్లారు. సిట్ విచారణ నేపథ్యంలో నందినగర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

**కాన్వాయ్‌పై పూల వర్షం**

రెండు రోజుల క్రితం సిట్ ఇచ్చిన నోటీసు ప్రకారం కేసీఆర్ ఈరోజు మధ్యాహ్నం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నందినగర్ నివాసానికి చేరుకున్నారు. కేసీఆర్ ఎర్రవల్లి నుంచి బయలుదేరే ముందు ఫామ్‌హౌస్ వద్దకు భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు తమ అధినేతకు అడుగడుగున నీరాజనాలు పలికారు. కేసీఆర్ కాన్వాయ్‌పై గులాబీ పూల వర్షం కురిపించారు. దారి పొడువునా జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

**ఆడియో, వీడియో రికార్డు**

కేసీఆర్ హైదరాబాద్ నందినగర్ నివాసానికి చేరుకునే సమయానికి అక్కడకు వచ్చిన పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. అంతకు ముందే కేసీఆర్ నివాసానికి చేరుకున్న సిట్ అధికారులు ఆయనను విచారించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నారు. కేసీఆర్ వాంగ్మూలాలు నమోదు చేసుకునేందుకు అవసరమైన కంప్యూటర్లు, ఆడియో, వీడియో పరికరాలను అమర్చుకున్నారు. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్న సమయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర కుటుంబ సభ్యులు నందినగర్ నివాసంలోనే ఉన్నారు.

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో ఆధారాల ధ్వంసంపై తొలుత ప్రారంభమైన దర్యాప్తు అక్రమ ఫోన్ ట్యాపింగ్‌వైపు మళ్లింది. ఈ వ్యవహారంలో అంతిమ లబ్ధిదారులెవరో తేల్చే ప్రయత్నాల్లో ఉన్న సిట్ అధికారులు నిందితుల నుంచి ఇప్పటికే సేకరించిన వాంగ్మూలాలను కేసీఆర్ ముందుంచి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

**ఇది కక్షసాధింపుకే పరాకాష్ట**

కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ విచారణ చేయడం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పరాకాష్ట అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆక్షేపించారు. సిట్ పేరిట ప్రతిపక్ష నేతపై ప్రతీకార దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ విచారణలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలనూ ఉల్లంఘించారన్న ఆయన నోటీసులు ఇవ్వడంలో చట్టపర విధానాలు పాటించలేదన్నారు. ఎర్రవెల్లిలో ఇవ్వకుండా నందినగర్ ఇంటి గోడలకు అంటించారని ఇలా చేయడం చౌకబారు రాజకీయం అని అన్నారు. కేసీఆర్ ఎక్కడ ఉంటున్నారో ఈ రాష్ట్రానికి తెలియదా? అని ప్రశ్నించారు. ఈ సిట్ 'సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్'గా పనిచేస్తోందని ఆరోపించారు. విచారణకు సహకరిస్తున్నప్పటికీ పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

దుర్వినియోగం చేశారు : దేశ భద్రత కోసం, ఉగ్రవాద నిర్మూలన కోసం ఫోన్ ట్యాపింగ్ ఉంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం దానిని దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. వ్యక్తిగత పనుల కోసం, రాజకీయ కక్షలకు ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకున్నారని ఆక్షేపించారు.

**సీఎం నివాసం వద్ద భద్రత పెంపు**

జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే సమాచారంతో అక్కడ భద్రత పెంచి పోలీసులను మోహరించారు. సీఎం, మంత్రుల నివాసాలను బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే అనుమానంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

## పూలాజీ బాబా చూపిన సన్మార్గ ఆధ్యాత్మిక ధ్యాన సేవలు ఆచరించాలి

**కోకస్ మన్నూర్ లో 21 వ వార్షికోత్సవ వేడుకలు**

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** పూలాజీ బాబా చూపిన..సన్మార్గ ఆధ్యాత్మిక ధ్యాన సేవలను భక్తులు ఆచరించి, సన్మార్గంలో పయనిం చాలని పూలాజీ బాబా శిష్యులు కోండిబా,,నోభ, అడవ్ ప్రకాష్ అన్నారు. మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో ఆదివారం పూలాజీ బాబా ధ్యాన మందిరం 21 వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పూలాజీ బాబా నిస్వా ర్థంగా కులం, మతం, భేదం, ధనికు డు నిరుపేద అనే తేడా లేకుండా అధ్యాత్మిక సేవలు అందించారని పేర్కొన్నారు. పూలాజీ బాబా చూపి న సన్మార్గాలతో నేడు లక్షలాది కుటుంబాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక సన్మార్గంలో నడుస్తున్నాయని అన్నారు.పూలాజీ బాబా చూపిన సన్మార్గాలతో ఆయన ఆశయ సాధన కోసం, మానవ జీవితాల్లో మార్పు వచ్చే విధంగా ప్రతి భక్తుడు కృషి చేయాలని వారు స్పష్టం చేశారు. అనంతరం సామూహిక అన్నదానం చేప ట్టారు. ఈ కార్య క్రమంలో ధ్యాన మందిర కేంద్రం అధ్యక్షులు కోథాల్కర్ అరవింద్ రావ్, మాజీ సర్పంచ్ లు పాముల మోతీరామ్, నరాల రవీందర్, కోథాల్కర్ గోవింద్ రావ్, కోథాల్కర్ వెంకట్ రావ్, కదం రంజిత్, కదం సంభాజీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఏఐ విజన్

-మొదటిపేజీ తరువాయి

అమెరికా నుంచి ఇవాళ రాత్రి హైదరాబాద్ రానున్నారు. గత నెల 19న ఉదయం మేడారంలో అమ్మవార్ల గద్దెలను పునః ప్రారంభించిన సీఎం, అక్కడి నుంచి నేరుగా శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి దావోస్ బయలుదేరారు. గత నెల 23 వరకు దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ రైజింగ్- 2047 విజన్ లక్ష్యాలను ప్రపంచానికి వివరించడంతో పాటు పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం పర్యటన జరిగింది.

**లీడర్‌షిప్‌పై సర్టిఫికెట్ కోర్సు**

ఏఐ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించింది. స్విట్జర్లాండ్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారు. హార్వర్డ్ యూనివర్సిటీలోని కెనడీ స్కూల్ ఆఫ్ గవర్నరమెంట్‌లో లీడర్‌షిప్‌పై సర్టిఫికెట్ కోర్సు చేశారు. గత నెల 25 నుంచి ఐదు ఖండాల్లోని 20 దేశాలకు చెందిన 62 మందితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు తరగతులకు హాజరయ్యారు. కోర్సు పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ సర్టిఫికెట్ అందజేసింది. హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి సర్టిఫికెట్ కోర్సు చేసిన మొదటి సీఎంగా ఘనత దక్కించుకున్నారు. రేవంత్ రెడ్డి తరగతులకు హాజరు కావడంతో పాటు అసైన్‌మెంట్‌లు, హోమ్‌వర్క్‌లు, గ్రూప్ ప్రాజెక్టులు పూర్తిచేశారు.

**అమరవీరుల స్మారక ట్రస్టు కార్యక్రమానికి సీఎం**

రాత్రికి హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి నేడు మంత్రులు, పీసీసీ ముఖ్యనేతలతో సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై చర్చించనున్నారు. మున్సిపల్ ఎన్నికలు, ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, ముఖ్య నేతల విచారణ, బొగ్గు గనుల వివాదం తదితర అంశాలపై సమాలో చనలు జరిపే అవకాశం ఉంది. రేపు మధ్యాహ్నం బంజారా హిల్స్‌లోని రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ అమరవీరుల



స్మారక ట్రస్టు కార్యక్రమానికి సీఎం హాజరై రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ప్రదానం చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 4న నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ముఖ్యమంత్రి మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది. 5న కరీంనగర్ జిల్లా చొప్పదండి, 7న వికారాబాద్ జిల్లా పరిగి, 8న భూపాలపల్లి, 9న మెదక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభల్లో పాల్గొంటారు.

**అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఏఐ విజన్**

హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నిర్వహించనున్న తొలి ఏఐ పాలసీ సింపోజియానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. మార్చిలో జరగనున్న ఈ సదస్సుకు హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. ఏఐ సదస్సును హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ డీన్ జెరెమీ వీన్‌స్టీన్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. గ్లోబల్ లీడర్లు, టెక్ నిపుణులతో కలిసి ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై జరిగే ప్యానెల్ డిస్కషన్‌లో కూడా సీఎం పాల్గొనే అవకాశం ఉంది. హార్వర్డ్ క్యాంపస్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ సదస్సుకు భారత్ నుంచి హాజరుకానున్న ఏకైక రాజకీయ నాయకుడు రేవంత్‌రెడ్డేనని సీఎంవో వర్గాలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఏఐ విజన్‌ను చాటిచెప్ప డానికి ఇది ఒక గొప్ప అవకాశమని ప్రభుత్వం పేర్కొంది.

## 'దేశ సంక్షోభంపై మోదీ సర్కార్ గుడ్డిగా వ్యవహరిస్తోంది'

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. "ఇదొక గుడ్డి బడ్జెట్. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ సంక్షోభాలు దీనికి కనిపించడం లేదు" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వానికి ఆలోచనలు అడుగంటాయని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సవాళ్లకు ఇందులో ఒక్కటంటే ఒక్క పరిష్కారం కూడా లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా బడ్జెట్‌పై స్పందించారు. దేశంలోని దయనీయ పరిస్థితులను వివరిస్తూ ఆరు కీలక అంశాలను ప్రస్తావించారు. "దేశంలోని యువతకు ఉద్యోగాలు లేవు, తయారీ రంగం కుప్పకూలుతోంది. పెట్టుబడిదారులు భయపడి తమ నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. సామాన్యుడి ఇంట్లో పొదుపు ఆవిరైపోతోంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న తీవ్ర ఆవేదనలో ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా రాబోయే ఆర్థిక ముప్పులను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. దేశం తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు, బడ్జెట్ ద్వారా దాన్ని సరిదిద్దాలి. కానీ ఈ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. వాస్తవాలను చూడటానికి ఇష్టపడటం లేదు. సంక్షోభంలో ఉన్న ప్రజలను ఆదుకునే చర్యలు ఇందులో శూన్యం" అని రాహుల్ విమర్శించారు.

**ఐడియాలు అయిపోయాయి: ఖర్గే**

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా మోదీ ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూనే, లోతైన విశ్లేషణ చేశారు. "మోదీ ప్రభుత్వానికి కొత్త ఆలోచనలు రావడం లేదు. 'మిషన్ మోడ్' అని గొప్పలు చెప్పుకునే వారు ఇప్పుడు 'ఛాలెంజ్ రూట్' లోకి వెళ్లిపోయారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ఎక్కడా ఆగడం లేదు. రాజకీయ చిత్తశుద్ధి లేదు. కనీసం విధానపరమైన లోపాలను దాచుకోవడానికి కొత్త స్లోగన్లు కూడా ఈ బడ్జెట్‌లో లేకపోవడం విడ్డూరం" అని అన్నారు. దేశంలో పెరిగిపోతున్న అసమానతలపై ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. "దేశంలో అసమానతలు బ్రిటిష్ పరిపాలన కాలం నాటి కంటే దారుణంగా పెరిగిపోయాయి. అయినా సరే ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు, పేదలకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. వారి గురించి కనీసం ప్రస్తావన కూడా లేదు" అని అన్నారు.

**తయారీ రంగం డీలా, మేక్ ఇన్ ఇండియా ఏది?**

ఆర్థిక వ్యవస్థ ఇంజిన్‌గా భావించే తయారీ రంగంపై ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. "తయారీ రంగం పునరుద్ధరణకు ఎలాంటి వ్యూహం లేదు. అది ఇంకా 13 శాతానికే పరిమితమైపోయింది. అసలు మీ 'మేక్ ఇన్ ఇండియా' ఏమైంది? ఎక్కడ దాక్కుంది?" అని నిలదీశారు. "యువతకు ఉపాధి కల్పించేందుకు సీరియస్ ప్లాన్ లేదు. మహిళల భాగస్వామ్యం పెంచే చర్యలు లేవు. పాత స్కిల్ డెవలప్‌మెంట్ పథకాల ఫలితాలేంటో చెప్పలేదు. ఎగుమతులు మందగించాయి. వాణిజ్య లోటు పెరిగింది. రూపాయి విలువ పతనమవుతోంది. వీటిని అడ్డుకోవడానికి మీ దగ్గర ప్లాన్ ఉందా?" అని ప్రశ్నించారు.

**సామాన్యుడికి చుక్కలు**

"ద్రవ్యోల్బణం నుంచి పేదలకు, మధ్యతరగతికి ఎలాంటి ఊరట లేదు. అప్పులు పెరుగుతున్నాయి, జీతాలు పెరగడం లేదు. వినియోగదారుల డిమాండ్ పెంచేందుకు ప్రభుత్వం దగ్గర ఆలోచనే లేదు" అని అన్నారు. సామాజిక భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఖర్గే ఆరోపించారు. "ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన కొత్త చట్టానికి నిధుల కేటాయింపు గురించి బడ్జెట్‌లో ఒక్క మాట కూడా లేదు. ఎందుకు?" అని ప్రశ్నించారు. "స్మార్ట్ సిటీల ఊసే లేదు. కనీసం నివసించడానికి పనికొచ్చే నగరాలైనా ఎప్పుడు చూస్తాం?" అని ఎద్దేవా చేశారు. సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింటోందని ఖర్గే విమర్శించారు. ఆర్థిక సంఘం సిఫార్సులను పక్కనపెట్టి, ఆర్థిక కష్టాల్లో ఉన్న రాష్ట్రాలకు మొండిచేయి చూపారని మండిపడ్డారు.

## ఇది దిశానిర్దేశం లేని అబద్ధాల బడ్జెట్

బడ్జెట్‌పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశంలేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె మండిపడ్డారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరేముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థికవ్యవస్థను సర్వనాశనం చేస్తోందని విమర్శించారు. ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదన్నారు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనదని మమత మండిపడ్డారు. విద్యా రంగానికి కేటాయింపులు లేవని చెప్పారు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారని అన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా అబద్ధాల కుప్ప అని విమర్శించారు. పశ్చిమబెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని మమతాబెనర్జీ ఆరోపించారు. తమ రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని అన్నారు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వాళ్లు తీసుకెళ్లి, తిరిగి వాళ్ల డబ్బు ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర ప్రమాణం

**ముంబయి:** నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ దివంగత అధినేత అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ (62) శనివారం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె ఖ్యాతి గడించారు. అధికార మహాయుతి కూటమిలో భాగమైన ఎన్సీపీ శాసనసభాపక్షం ఆమెను తమ నాయకురాలిగా ఎన్నుకుని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు లేఖను అందించింది. దానిని గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు పంపారు. సునేత్రకు ఎక్సైజ్ శాఖ కేటాయించారు. ఆర్థిక శాఖను కేటాయించలేదు. ఆమెకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగకుండా పనిచేయడం ద్వారా ఆమె అజిత్ ఆశయాన్ని సాధిస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. సునేత్ర ప్రమాణంతో ఎన్సీపీ చీలిక వర్గాల విలీనానికి విఘాతం కలిగినట్టు కనిపిస్తోంది.

**మాకు సమాచారం లేదు: శరద్**

పదవీ స్వీకార ప్రమాణం గురించి తమకు సమాచారమే లేదని, పత్రికల ద్వారానే విషయం తెలిసిందని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ అన్నారు. 'మమ్మల్నెందుకు విశ్వాసంలోకి తీసుకుంటారు? వాళ్ల పార్టీ వేరు, మా పార్టీ వేరు' అని వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 12న చీలికవర్గాల విలీనాన్ని ప్రకటించాలని స్వయంగా అజిత్ పవార్ నిర్ణయించారని, ఆయన ఆకాంక్ష నెరవేరుతుందనే ఆశిస్తున్నామని చెప్పారు. నాలుగు నెలలుగా అజిత్ పవార్, జయంత్ పాటిల్‌లు విలీనం విషయంలో తమతో చర్చిస్తున్నారని, దురదృష్టకర విమాన ప్రమాద ఘటన ఆ ప్రక్రియకు విఘాతం కలిగించిందన్నారు. అజిత్‌ను తిరిగి తీసుకురాలేమని, ప్రస్తుత పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలన్నది చూడాలని వ్యాఖ్యానించారు.

## పశు పెంపకందారులకు అవగాహన సదస్సు

**వాస్తవ నేస్తం,పోతంగల్:** కోటగిరి ఉమ్మడి మండలంలోని పశు పెంపకం దారులకు పశు వైద్య కళాశాల కోరుట్ల మరియు పశు వైద్య పశు సంవర్ధక శాఖ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కళాశాల వైద్య బృందం ద్వారా పశువులకు అన్ని రకాల ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. పశుపెంపకందార్లకు అవగాహన,సలహాలు సూచనలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం వివరాలు ఈ కింది విధంగా ఉంటాయన్నారు. ఫిబ్రవరి 2న జల్లాపల్లిఫారం,రాంపూర్,సుంకిని ఫిబ్రవరి 3న సుద్దులం,కల్లూర్ ఫీబ్రవరి 5న హంగర్గా ఫారం గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నందున పశు పెంపకందార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని యూనివర్సిటీ అధ్యాపకులు కోరారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం..

-మొదటిపేజీ తరువాయి

చేశారని.. దాంట్లో కూడా తెలంగాణను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీఐఎల్ లాంటి కంపెనీని హైదరాబాద్‌లో పెట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్న భట్టి.. కెమికల్ పార్క్‌లో కూడా హైదరాబాద్‌కు చోటు దక్కలేదని విమర్శించారు.

దానిని కూడా ముంబయికి తరలించారని, తెలంగాణ రాష్ట్రం ఏం తప్పు చేసిందని భట్టి ప్రశ్నించారు. రీజినల్ మెడికల్ హబ్ అని మెన్షన్ చేసినా... అందులో కూడా తెలంగాణ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన కోసం ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసినా సాయం అందలేదన్నారు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించినా...టూరిజం విషయంలో కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదన్నారు.

# టమాట ధరల పతనంతో రైతన్నల కుదేలు



**జిల్లాలో తీవ్రంగా ప్రభావితమైన టమాటా రైతులు.. పెరుగుతున్న సాగు ఖర్చులు.. తగ్గుతున్న ఆదాయం**

**ఒకప్పుడు లాభాల పంట.. నేడు నష్టాల భారంగా మారిందని రైతులకు రైతుల ఆందోళన**

**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు..**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ఒకప్పుడు వంటింట్లో తప్పనిసరిగా ఉండే టమాటా పంట నేడు రైతన్నలకు శాపంగా మారింది. రోజువారీ వంటల్లో కీలకమైన పాత్ర పోషించే టమాటకు ఒకప్పుడు విపరీతమైన డిమాండ్ ఉండగా, ప్రస్తుతం అదే పంట రైతుల జీవనోపాధికి భారంగా మారింది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, గుడిహత్నూర్ తదితర మండలాల్లో విస్తారంగా సాగు చేసిన టమాట పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. పంట చేతికొచ్చే దశలో ధరలు కుప్పకూలిపోవడంతో రైతుల ఆశలు అడియాసలవుతున్నాయి. మార్కెట్‌లో ఒక్క క్యారెట్ టమాటకు కేవలం రూ.50 మాత్రమే ధర పలకడం రైతులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. ఈ ధర కోత ఖర్చులు, రవాణా వ్యయాలు కూడా కవర్ చేయలేని పరిస్థితి నెలకొనడంతో రైతులు అయోమయానికి లోనవుతున్నారు. సాగు ప్రారంభం నుంచి పంట కోత వరకు విత్తనాలు, నర్సరీ మొక్కలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, నీటిపారుదల వ్యయాలు వంటి వాటిపై భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు, అమ్మకాల సమయంలో మాత్రం తగిన ఆదాయం దక్కక తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సాగుకు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో పాటు, అప్పుల భారం రోజురోజుకీ పెరుగుతుండటంతో రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ముఖ్యంగా అప్పులపై సాగు చేసిన చిన్న, సన్నకారు రైతులు మరింత కష్టాల్లో కూరుకుపోయారు. కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, జీవన వ్యయాలు తీరుస్తామనే ఆశతో పంటపై ఆధారపడిన రైతులు, ప్రస్తుతం ఎటు పోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పెరుగుతున్న సాగు ఖర్చులు.. తగ్గుతున్న ఆదాయం..**

టమాట సాగు అనేది కేవలం విత్తనాలు వేసి పంట కోయడమే కాదు. నర్సరీల నుంచి నాణ్యమైన మొక్కలను కొనుగోలు చేయడం, పొలంలో నాటడం, నీటిపారుదల, ఎరువులు, పురుగుమందులు, కూలీ ఖర్చులు, పంట సంరక్షణ వంటి అంశాలపై రైతులు వేల రూపాయలు వెచ్చిస్తున్నారు. ఎండలు, వానలు, చీడపీడల మధ్య పంటను కాపాడుకుంటూ, చివరకు కోతకు సిద్ధం చేసిన తరువాత మార్కెట్‌కు తీసుకెళ్లే దశలోనే రైతుల ఆశలు అడియాసలవుతున్నాయి. కోత ఖర్చులు, రవాణా వ్యయాలు భరించి మార్కెట్‌కు వెళ్లినా సరైన ధర దక్కకపోవడం రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.





**ఒకప్పుడు లాభాల పంట.. నేడు నష్టాల భారంగా**

గతంలో ఈ ప్రాంతంలో టమాట పంట దిగుబడి తక్కువగా ఉన్న సందర్భాల్లో టమాటకు భారీ డిమాండ్ ఉండేదని రైతులు గుర్తు చేస్తున్నారు. వంటల్లో టమాట తప్పనిసరి కావడంతో, మార్కెట్‌లో టమాట కొరత ఏర్పడిన సమయంలో కిలో ధర రూ.100 నుంచి రూ.150 వరకు పలికేదని తెలిపారు. అప్పట్లో అధిక ధర ఉన్నప్పటికీ వినియోగదారులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. అలాంటి రోజులు ఇప్పుడు గడిచిపోయాయని, ప్రస్తుతం టమాట పంట లాభాలకన్నా నష్టాలనే మిగులుస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో టమాట పంటకు మంచి దిగుబడి వచ్చింది. పొలాలు ఎర్రగా మెరిసే టమాట పంటతో నిండిపోయినా, అదే అధిక దిగుబడి రైతులకు శాపంగా మారిందని వారు చెబుతున్నారు. ఉత్పత్తి ఎక్కువగా ఉండటం, మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోవడం, నిల్వ సదుపాయాలు లేకపోవడం వంటి కారణాలతో ధరలు భారీగా పడిపోయాయి. పంటను ఎక్కువ రోజులపాటు నిల్వ ఉంచే వీలులేకపోవడంతో, ఎంత తక్కువ ధర వచ్చినా అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులది.

**ప్రభుత్వ జోక్యం కోరుతున్న రైతన్నలు..**

ఈ పరిస్థితుల్లో సాగుకు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవడంతో టమాట సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని వాపోతున్నారు. పంటపై ఆశలు పెట్టుకున్న రైతులకు చేతికొచ్చే సమయంలో ఆదాయం లేకపోవడం వల్ల ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నామని తెలిపారు. ముఖ్యంగా అప్పులపై సాగు చేసిన రైతులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బ్యాంకులు, సహకార సంఘాలు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి తీసుకున్న రుణాల భారం పెరిగిపోతుండటంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ అవసరాలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు కూడా తీర్చలేని పరిస్థితి నెలకొన్నదని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి టమాట పంటకు గిట్టుబాటు అయ్యే మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. మార్కెట్‌లో ధరల పతనాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వ జోక్యం అవసరమని, అవసరమైతే నాఫెడ్ లేదా ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోళ్లు చేపట్టి ధరలను స్థిరపర్చాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా టమాట వంటి త్వరగా పాడయ్యే పంటలకు ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు ఏర్పాటు చేసి రైతులు పంటను కొంతకాలం నిల్వ చేసుకునే అవకాశం కల్పించాలని సూచిస్తున్నారు. ఇలాంటి మౌలిక వసతులు ఉంటే మధ్యవర్తుల చేతిలో దోపిడీకి గురికాకుండా రైతులకు న్యాయం జరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## కేసీఆర్‌పై రాజకీయ వేధింపులు ఆపాలి : బీఆర్ఎస్ నేతల ధర్నా

### ఇచ్చోడలో రాస్తారోకో నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు

**వాస్తవ నేస్తం:ఇచ్చోడ:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సిట్ విచారణ పేరుతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడాన్ని గులాబీ సైన్యం తీవ్రంగా ఖండిస్తూ, ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వానికి ఆసక్తి లేదని, పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్‌పై ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయ వేధింపులకు దిగుతోందని విమర్శించారు. సిట్ విచారణ పేరుతో జరుగుతున్న ఈ చర్యలు పూర్తిగా కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సారథిగా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన నాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేశారు. అలాంటి ప్రజాదరణ కలిగిన నాయకుడిపై అక్రమ కేసులు నమోదు చేయడం, నోటీసులు జారీ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచినట్లేనని పేర్కొన్నారు. ఉద్యమ కాలంలో గులాబీ సైన్యం ఎన్నో కేసులు, నిర్బంధాలు, పోలీసు అణచివేతలను ఎదుర్కొందని, అయినప్పటికీ ఎప్పుడూ భయపడలేదని నేతలు స్పష్టం చేశారు. ఇప్పుడూ అదే స్ఫూర్తితో ప్రజల తరఫున పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరికలు జారీ చేశారు. ఎంతటి వేధింపులు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రకటించారు. కేసీఆర్‌పై సిట్ విచారణ పేరుతో జరుగుతున్న రాజకీయ వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు ఈ రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ తరహా చర్యలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, మాజీ సర్పంచ్ పాండు రంగ్, నార్వడే రమేష్, షాబీర్, మతిన్, గణేష్, ప్రవీణ్, గణపతి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## జాతరకు ముస్తాబైన ఆలయం



**వాస్తవ నేస్తం, ఇచ్చోడ:** మండలంలోని సిరిచెల్మ గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించనున్న గుండప్పయ్య భీమన్న జాతరకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. స్థానిక నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు ఘనంగా చేపట్టి, ఆలయ ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలు, పుష్పాల అలంకరణలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు సేవా సంఘం సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి గుండప్పయ్య భీమన్న జాతరను భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడనుంది. మంగళవారం తెల్లవారు జామున సంప్రదాయబద్ధంగా బండారి బసంతం కళ్యాణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం భక్తులకు కన్నుల పండువగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. పూజలు, వ్రతాలు, ప్రత్యేక ఆరాధనలతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అనంతరం భక్తుల కోసం సామూహిక అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు నాయక్ పోడ్ సేవా సంఘం సభ్యులు తెలిపారు. జాతరలో పాల్గొనే భక్తులందరూ ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, ప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు.

## కేసీఆర్‌కు నోటీసులపై బీఆర్ఎస్ ఆగ్రహం : కోటగిరిలో భారీ రాస్తారోకో



**వాస్తవ నేస్తం,కోటగిరి :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు భారీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు 'సిట్' నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ గడ్డపై రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ వంటి గొప్ప నాయకుడికి నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన నాయకుడిని విచారణ పేరుతో వేధించడం అంటే తెలంగాణ జాతిని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ అనేది పోలీసు అధికారులకు సంబంధించిన అంశమని, ఇందులో మాజీ ముఖ్యమంత్రిని భాగం చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాజీ మంత్రులను, పార్టీ ముఖ్య నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ జరపాలంటే కేసీఆర్ కోరిన చోటుకు వెళ్లి చేయాలి తప్ప, ఇలా ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మోరే కిషన్, వల్బాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఫారుక్, ఎత్తోండ దేవేందర్, సమీర్, గంగా ప్రసాద్ గౌడ్, కప్ప సంతోష్, శంకర్ గౌడ్, కన్నం సాయిలు, పాల గంగారం, హస్గుల శ్రీకాంత్ సహా వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## 254 వారాలుగా నిరుపేదలకు అన్నదానం



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ :** నిరుపేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న సంగెం చారిటబుల్ ట్రస్ట్ గత 254 వారాలుగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదిలాబాద్ పట్టణంలో ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి ఆదివారం ఆదిలాబాద్ ప్రయాణప్రాంగణం, రైల్వే స్టేషన్ పరిసరాల్లో పేదలకు అన్నదానం చేస్తూ మానవతా సేవలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆదివారం ఆదిలాబాద్ ప్రయాణప్రాంగణంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే సేవా కార్యక్రమాలు ప్రారంభమై, ప్రయాణికులు, నిరుపేదలు, కార్మికులు పెద్ద సంఖ్యలో అన్నదానం స్వీకరించారు. నిరంతరంగా 254 వారాలుగా ఈ సేవ కొనసాగుతుండటం స్థానికుల్లో ప్రశంసలు పొందుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంకోలి ప్రైమరీ హాస్పిటల్ హెల్త్ సూపర్వైజర్ బొమ్మేత సుభాష్ హాజరై పేదలకు స్వయంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సంగెం చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సేవా తత్వాన్ని ఆయన అభినందించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం, మహేందర్ రెడ్డి, సలీమ్, అంబయ్య, రాజయ్య తదితరులు పాల్గొని సేవా కార్యక్రమానికి సహకరించారు. భవిష్యత్తులో కూడా నిరుపేదల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com